మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


గురువారం THURSDAY 5.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+16/12 Pages: 16 +16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 101 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సప్తమి

గురువారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-02. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి పూర్తి. నక్షత్రం: మృగశిర రాత్రి 7-40 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-43 నుంచి మర్నాడు ఉదయం 6-27 వరకు. రాహు కాలం: పగలు 1-33 నుంచి పగలు 3-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-05 నుంచి ఉదయం 10-53 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-50 నుంచి పగలు 3-38 వరకు. అమృతకాలం: ఉదయం 10-25 నుంచి పగలు 12-06 వరకు.



## వరల్డ్‌కప్ వార్

నేటి నుంచి క్రికెట్ మెగాటోర్నీ

బరిలో పది అత్యుత్తమ జట్లు

ఆరంభ వేడుకలు లేకుండానే

ఇంగ్లండ్, న్యూజిలాండ్ తొలి పోరు

టైటిల్ ఫేవరెట్‌గా భారత్ › 11



## పతక నీరాజనం

జావెలిన్‌త్రోలో చోప్రాకు స్వర్ణం

కిశోర్‌కుమార్‌కు రజతం

జ్యోతిసురేఖ జోడీకి పసిడి

రిలే టీమ్‌లో భారత్ టాప్

అథ్లెటిక్స్‌లో మనోళ్ల హవా › 11



### మాడల్ కాదు.. మన బతుకమ్మ

*బతుకమ్మ పండుగ కానుకగా ఆడబిడ్డలకు సర్కారు అందిస్తున్న చీరల పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రారంభమైంది. సుమారు 1.2 కోట్లమందికి చీరలు పంపిణీ చేయనున్నారు. బుధవారం ఖమ్మంలో బతుకమ్మ చీరతో మురిసిపోతున్న ఓ మహిళ.*

### ఆర్టీసీ ఉద్యోగులకు 4.8% డీఏ

మొత్తం 9 పెండింగ్ డీఏలు మంజూరు

అక్టోబర్ వేతనంతో చెల్లించనున్న ప్రభుత్వం › 5

### మరో 350 గుడులకు ధూప-దీపం

6,271కు చేరిన పథకం పరిధిలోని ఆలయాలు › 8

ఈ నెల నుంచే రూ.10 వేల గౌరవ వేతనం అమలు

అర్చక, ఉద్యోగ జేఏసీ హర్షం

### బీసీలకు స్వదేశీ విద్యానిధి

ఏటా గరిష్ఠంగా రూ.2 లక్షల ఫీజు రీయింబర్స్‌మెంట్

ఈ విద్యాసంవత్సరం నుంచే

దేశవ్యాప్తంగా టాప్-200 విద్యాసంస్థలకు వర్తింపు

సుమారు 10 వేల మందికి లబ్ధి.. ఉత్తర్వులు జారీ › 3

### 15,750 మంది కొత్త కానిస్టేబుళ్లు

అభ్యర్థుల ఎంపిక పూర్తి


పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటన › 8

### ఆప్ ఎంపీ సంజయ్ అరెస్టు › IV

ఎక్సైజ్ పాలసీ కేసులో అదుపులోకి తీసుకొన్న ఈడీ

ఢిల్లీలోని ఎంపీ నివాసంలో 10 గంటలపాటు సోదాలు

అరెస్టును ఖండించిన కేజ్రీ




• పాలమూరులో నిండుతున్న అంజనగిరి సాగర్



*పాలమూరు రంగారెడ్డి మొదటి లిఫ్ట్ మోటర్-1 నుంచి నీటిని ఎత్తిపోయడంతో 1.5 టీఎంసీలకు పైగా చేరిన జలాలతో కళకళలాడుతున్న అంజనగిరి రిజర్వాయర్*

# ఎట్టకేలకు ట్రిబ్యునల్

## తెలంగాణ పోరాట ఫలితం.. తలొగ్గిన మోదీ సర్కారు

సెక్షన్-3 ప్రకారం కృష్ణా జలాల పునఃపంపిణీకి అంగీకారం

ట్రిబ్యునల్-2పై టీవోఆర్ జారీకి కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

తొమ్మిదేండ్లుగా వినతుల్ని పెడచెవిన పెట్టిన మోదీ సర్కారు

ఎన్నికల వేళ హడావుడిగా నిర్ణయం.. ఓట్ల కోసం గాలం

*కృష్ణా జలాల సాధనకోసం పదేండ్లుగా తెలంగాణ చేసిన పోరాటం ఫలించింది. ఎట్టకేలకు ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర మంత్రివర్గం బుధవారం నిర్ణయం తీసుకున్నది. దీంతోపాటు తెలంగాణలో పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపైనా కేంద్ర క్యాబినెట్ తీర్మానం చేసింది. ఇన్నాళ్లూ రాష్ట్రప్రభుత్వం ఎన్నిమార్లు వినతులందించినా పట్టించుకోని మోదీ సర్కారు ఎన్నికలవేళ ఆగమేఘాలపై ఈ నిర్ణయాలను ప్రకటించారు.*

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): 'లక్ష్య సిద్ధి ఆలస్యమైతే కావచ్చు.. కానీ మన పోరాటం కచ్చితంగా ఫలిస్తుంది'.. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకుడు, నేటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తరుచూ చెప్పిన మాట ఇది. తెలంగాణ ఉద్యమంలో ఈ మాట అక్షరాలా నిజమైంది. ఇప్పుడు కృష్ణా జలాల సాధన విషయంలో కూడా అదే నిజమైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాలను అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లుగా చేసిన అలుపెరుగని పోరాటం కేంద్ర ప్రభుత్వ మెడలు వంచింది. ఇంతకాలం అర్థంపర్థంలేని కొర్రీలతో జాప్యం చేసిన కేంద్రంలోని బీజేపీ సర్కారు, తెలంగాణ ప్రభుత్వ పోరాటంతో చివరకు దిగిరాక › 5వ పేజీలో

### పక్కా ఎన్నికల స్టంటే!

పదేండ్లకు గుర్తుకొచ్చిన గిరిజన వర్సిటీ, పసుపు బోర్డు

కృష్ణా జలాల్లో వాటా తేల్చేందుకు ఇన్నేండ్లకు ట్రిబ్యునల్ ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వలేదని ఇప్పటిదాకా బుకాయించిన కేంద్రానికి ఇప్పుడు ఎవరిచ్చినట్టు? › 5

14 సార్లు పర్యటించిన ప్రధాని

12 సార్లు రాష్ట్రానికి మొండిచేయి

# ఓ స్కీం.. రేపు రా!

## 5 గ్యారెంటీల అమలుకు పైసల్లేవ్

## కర్ణాటకలో కాంగ్రెస్ హ్యాండ్సప్

ఆ పథకాలతో అబద్ధాలకోరులం అయ్యాం

ప్రజల ముందు దోషులుగా నిలబడుతున్నాం

అవి మా నేతలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి

నిధులు లేక సీఎం నిస్సహాయంగా మారారు

గుట్టువిప్పిన కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే షడాక్షరి



*మేం కుండలు తయారు చేసుకుంటాం. అందుకు సంబంధించి మాకు ఏమైనా సాయం చేయండి సార్ అని నన్ను ఒకరు అడిగారు. ఇప్పుడైతే వీలు కాదు.. ఎందుకంటే ప్రస్తుతం మనం 5 గ్యారెంటీ పథకాలను నడిపిస్తున్నాం.. బడ్జెట్ అంతా దానికే సరిపోతున్నది. ఈ ఐదు హామీలు మనల్ని ఇతర అభివృద్ధి పనులు చేయకుండా పడుకోబెట్టాయని చెప్పాను. వచ్చే బడ్జెట్‌లో చూద్దామని అన్నాను.*

***-కర్ణాటకలోని తిప్తూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే కే షడాక్షరి***



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): 'నింగిలో మొగులు చూసి కొని నిండుకుండ ఒలకబోసుకొన్నట్టు' అయ్యింది కర్ణాటక ప్రజల పరిస్థితి. ఎన్నికల సమయంలో అరచేతిలో స్వర్గం చూపించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే నరకాన్ని పరిచయం చేస్తున్నది. అలవికాని '5 గ్యారెంటీ' పథకాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. తమ కొత్త గ్యారెంటీ పథకాలను › 3వ పేజీలో

# 3,17,14,832

## ..ఇదీ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య

8.11 లక్షల మంది 18, 19 ఏండ్లవారే

ఎన్నికల సంఘం తుది జాబితా ప్రకటన

జనవరి జాబితాకన్నా 17 లక్షలు ఎక్కువ

నామినేషన్‌కు 10 రోజుల ముందు వరకూ కొత్త దరఖాస్తులకు అవకాశం

సగటున ప్రతి నిమిషానికో కొత్త ఓటరు

ఐదేండ్లలో 36.5 లక్షలమంది ఓటర్ల వృద్ధి

పెరిగిన మహిళలు.. తగ్గిన థర్డ్‌జెండర్లు

**రాష్ట్రంలో ఓటర్ల వివరాలు...**



| | |
|---|---|
| పురుషులు 1,58,71,493 | థర్డ్ జెండర్ ఓటర్లు 2,557 |
| మహిళలు 1,58,43,339 | 18,19 ఏండ్లు నిండినవారు 8,11,640 |
| సర్వీసు ఓటర్లు 15,338 | 80 ఏండ్లు పైబడిన.. 43,943 |
| ఓవర్‌సీస్ ఓటర్లు 2,780 | దివ్యాంగ ఓటర్లు 5,06,493 |

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 3.17 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు బుధవారం ఓటరు తుది జాబితాను ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విడుదల చేశారు. రాష్ట్రంలో 1,58,71,493 పురుషులు, 1,58,43,339 మహిళా ఓటర్లు, 8.11లక్షల మంది 18, 19 ఏండ్ల వయసున్న ఓటర్లు ఉన్నారని వికాస్‌రాజ్ వెల్లడించారు. 6.10 లక్షల మంది మరణించిన వారి ఓట్లను తొలగించామని వివరించారు. ఒక ఇంట్లో ఆరుగురి కంటే ఎక్కువ మంది ఉన్న 7.66 లక్షల కుటుంబాల వివరాలను ఎన్నికల సిబ్బంది స్వయంగా వెళ్లి తనిఖీ చేశారని తెలిపారు. ఈ ఏడాది జనవరిలో ప్రచురించిన ఓటరు జాబితాలో కంటే అదనంగా 5.8 శాతం ఓటర్లు పెరిగారని వెల్లడించారు. 17,01,087 మంది కొత్తగా, 6,10,694 మంది తొలగింపు కోసం, 5,80,208 మంది వివరాల సవరణ కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఓటరు జాబితాలో థర్డ్ జెండర్లు 2,557 మంది, 80 ఏండ్లకు పైబడిన వారు 43,943 మంది › 5వ పేజీలో

• బీఆర్‌ఎస్‌లోకి నందికంటి శ్రీధర్



### కాంగ్రెస్‌లో బీసీలకు స్థానం లేదు

ఎన్నేండ్లు కష్టపడినా చివరకు మొండిచెయ్యే: నందికంటి › 2

శ్రీధర్‌కు బీఆర్‌ఎస్‌లో సముచిత గౌరవం కల్పిస్తాం: కేటీఆర్

## పటాన్‌చెరు పాట 12 కోట్లు

టికెట్ ఫర్ సేల్

టికెట్లు అర్రాస్‌కు పెట్టిన రేవంత్

కొత్త మనోహర్‌రెడ్డి ఆరోపణ

వసూళ్ల జాబితా వెల్లడించిన నేత



హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిలర్ అని, డబ్బులు ఇచ్చిన వారికే టికెట్లు ఖరారు చేస్తున్నారని కాంగ్రెస్ బహిష్కృత నేత కొత్త మనోహర్‌రెడ్డి ఆరోపించారు. తాను అడిగిన డబ్బు ఇవ్వని వారిని సర్వేలో ఓడిపోయినట్టు తేలిందని బ్లాక్‌మెయిల్ › 4వ పేజీలో

**రేవంత్‌పై 'కొత్త' ఆరోపణలివీ..**

- **పటాన్‌చెరు టికెట్ కోసం..** గాలి అనిల్‌కుమార్ నుంచి రూ.12కోట్లు గెలిస్తే రెవెన్యూమంత్రి పదవి
- **మహేశ్వరం టికెట్ కోసం..** చిగురింత పారిజాత నుంచి రూ.10 కోట్లు. 5 ఎకరాల స్థలం కూడా..
- **కల్వకుర్తి టికెట్ కోసం..** కాంగ్రెస్ నేత కసిరెడ్డి నారాయణరెడ్డి నుంచి రూ.6 కోట్లు వసూలు

## సిక్కింలో 22 మంది జవాన్ల గల్లంతు

ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయిన మరో 60 మంది పౌరులు › IV

లోనాక్ సరస్సు ప్రాంతంలో కుంభవృష్టి.. తీస్తా నది ఉగ్రరూపంతో వరద

# సీఎం కేసీఆరే శ్రీరామరక్ష

## కులవృత్తులకు జీవం పోసిన ఘనత ఆయనదే

• రజక వృత్తిని కాపాడేందుకే మోడ్రన్ ధోబీఘాట్లు • తెలంగాణపై మరోసారి దాడికి ఢిల్లీ పార్టీల కుట్రలు

• కాంగ్రెస్, బీజేపీ ముసుగులో వచ్చే వాళ్లతో జాగ్రత్త • కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 4: సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష అని, ఆయన పాలనలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా మారిందని రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీ సంక్షేమ శాఖల మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఉమ్మడి పాలనలో నిర్వీర్యమైన కులవృత్తులకు స్వరాష్ట్రంలో జీవం పోసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని, నాడు అష్టకష్టాలు పడ్డ రజకులను ఆదుకున్నారని కొనియాడారు. గతంలో ఎండనకా.. వాననక బట్టలు ఉతికేందుకు చెరువు గట్ల వద్దకు వెళ్లి రోగాలపాలయ్యేవారన్నారు. కుదేలైన రజకుల వృత్తిని కాపాడేందుకే ప్రభుత్వం మోడ్రన్ ధోబీఘాట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. కరీంనగర్‌లోని గోదాంగడ్డలో ₹2కోట్లతో నిర్మించిన మోడ్రన్ ధోబీఘాట్‌ను బుధవారం మంత్రి ప్రారంభించి, మాట్లాడారు. సిరిసిల్ల, సిద్దిపేట తర్వాత కరీంనగర్‌లోనే దీనిని నిర్మించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇక్కడ రోజుకు 2,500 దుస్తులు శుభ్రం చేసి, ఇస్త్రీ కూడా చేసే అవకాశముందన్నారు. నగర జనాభాకు అనుగుణంగా ధోబీఘాట్ల సంఖ్య పెంచేందుకు కసరత్తు చేస్తున్నామని, ప్రస్తుతం మరొక ధోబీఘాట్ నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించామన్నారు. ఇప్పటికే రజకులు, నాయీబ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నామన్నారు. ఉమ్మడి పాలనలో నగరాభివృద్ధి కొరవడిందని, స్వరాష్ట్రంలో నగరం నలువైపులా శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన పాలనలో ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణపై మరోసారి దాడి చేసేందుకు సీమాంధ్రులు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. షర్మిల, కిరణ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ పార్టీల అండతో చిచ్చుపెట్టే యత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వాళ్లు ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీల ముసుగుతోవస్తూ తెలంగాణను తిరిగి ఆంధ్రాలో కలిపేందుకు కుతంత్రాలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తమై తిప్పికొట్టాలని సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు భూమాఫియాగాళ్లు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారని, అలాంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ ₹2 కోట్లతో నగరంలో నిర్మించిన ఆధునిక దోబీఘాట్ రాష్ట్రంలోనే మూడోదన్నారు. రజకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎకరం స్థలంలో నిర్మించిన ధోబీఘాట్‌తో పాటు కమ్యూనిటీ హాల్, మడేళేశ్వర, మైసమ్మ గుడులు కూడా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించి ఇచ్చినట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరా కోసం మున్సిపల్ నిధుల నుంచి ₹20 లక్షలు చెల్లించినట్లు తెలిపారు.



*కరీంనగర్‌లో మోడ్రన్ ధోబీఘాట్‌లో యంత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, చిత్రంలో మేయర్ సునీల్ రావు*

# కొమురెల్లి మల్లన్నకు ఐటీ నోటీసు



**రూ.8.64 కోట్ల పన్ను.. 3.49 కోట్ల జరిమానా**

**బాసర సరస్వతి, ఎములాడ రాజన్నకూ తాఖీదులు!**

**నిజామాబాద్ సభలో ఆలయాలపై మోదీ కపట ప్రేమ**

**గంటల వ్యవధిలోనే పలు గుడులకు నోటీసులు**

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): హిందూ ధర్మానికి తామే పరిరక్షకులమని, దేవుళ్లను కొలవడంలో.. గుళ్లు, ఆలయాలను కాపాడటంలో తమను మించిన భక్తులు లేనే లేరని చెప్పుకొనే బీజేపీ అసలు నైజం బట్టబయలైంది. తమిళనాడులో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవాలయాల ఆస్తులను కబ్జా చేస్తున్నదని, మైనార్టీల ప్రార్థనా మందిరాల ఆస్తుల జోలికి వెళ్లడం లేదని › 5వ పేజీలో